ఘనంగా సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

కడప కార్పొరేషన్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు కడప నగరంలో ఘనంగా జరిగాయి. ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు నగరమంతా ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేశారు. గురువారం ఉదయం స్థానిక వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజద్‌బాషా, మేయర్ సురేష్ బాబు, ఎమ్మెల్సీ ఎంవీ రామచంద్రారెడ్డి, ఆర్టీసీ ఛైర్మన్ ఏ. మల్లికార్జునరెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్‌లు భారీ కేక్‌ను కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

- ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం, మేయర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్థిల్లాలని ఆకాంక్షించారు. రాష్ట్రానికి మరో ముప్పై ఏళ్లపాటు ఆయనే ముఖ్యమంత్రిగా ఉండాలని కోరారు. అనంతరం వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు త్యాగరాజు ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు.
- ఈ కార్యక్రమంలో ఏపీ సోషల్ వెల్ఫేర్ బోర్డు ఛైర్మన్ పులి సునీల్ కుమార్, వైఎస్సార్‌సీపీ నాయకులు పి. జయచంద్రారెడ్డి, హాఫీజుల్లా, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ వినోద్ కుమార్, కంచుపాటి బాబు, పి. సంపత్ పాల్గొన్నారు.
- వైఎస్సార్‌సీపీ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు సమరనాథరెడ్డి ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. మైనార్టీ జిల్లా అధ్యక్షుడు చాంద్‌బాషా ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎస్. సుబ్బారెడ్డి, ఏ. బాలక్రిష్ణారెడ్డి, కార్పొరేటర్లు ఎం. సుబ్బారెడ్డి, షఫీ, షంషీర్, శ్రీరాములు, రత్నకుమారి, పత్తిరాజేశ్వరి, మునిశేఖరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కడప కార్పొరేషన్ : వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న డిప్యూటీ సీఎం అంజద్‌బాషా, మేయర్ సురేష్ బాబు తదితరులు



కడప కార్పొరేషన్ : సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న డిప్యూటీ సీఎం అంజద్‌బాషా, ఆర్టీసీ ఛైర్మన్ మల్లికార్జునరెడ్డి, మేయర్ సురేష్ బాబు

- కడప నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయం ఎదుట వైఎస్సార్‌సీపీ యువజన నాయకుడు రహీమ్ ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం అంజద్‌బాషా, మేయర్ సురేష్ బాబు, ఆర్టీసీ ఛైర్మెన్ మల్లికార్జునరెడ్డిలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం 1000 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు లక్ష్మయ్య, మియ్యా, రామ్మోహన్‌రెడ్డి, షఫీవుల్లా, టీపీ వెంకట సుబ్బమ్మ పాల్గొన్నారు.
- మద్రాసు రోడ్డులోని నూర్ ఏ జహాన్ కళ్యాణ మండపంలో వైఎస్సార్‌సీపీ గల్ఫ్, కువైట్ కన్వీనర్లు బీహెచ్ ఇలియాస్, బాలిరెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం అంజద్‌బాషా, మేయర్ సురేష్ బాబు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్‌లు ముఖ్య అతిథులుగా హాజరై అంధ విద్యార్థుల మధ్య భారీ కేక్‌ను కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం అంధులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్‌టీఎస్ డైరెక్టర్ బీహెచ్ ఇలియాస్, ఎస్ఆర్ఐలు షేక్ అన్సర్‌బాషా, గయాజ్, బాబు బాయ్, ఉస్మాన్, రమణయాదవ్, జాఫర్, ఉమైర్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ ఏఎఫ్‌యూలో మెగా రక్తదాన శిబిరం

ఏఎఫ్‌యూ : కడప నగరంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్‌ఆర్ట్స్ విశ్వవిద్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ఆచార్య బానోతు ఆంజనేయప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య ఇ.సి. సురేంద్రనాథ్‌రెడ్డి ప్రారంభించారు. తొలుత వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. 50 మంది రక్తదానం చేశారు.

వైవీయూ : వైవీయూలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆప్కాస్ ఉద్యోగుల ఆధ్వర్యంలో నిర్వహించిన కేక్ కటింగ్ కార్యక్రమానికి వీసీ ఆచార్య చింతా సుధాకర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. రఘునాథరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాసామాగ్రి అందచేత

కడప ఎడ్యుకేషన్ : కడప రాధాకృష్ణనగర్ కార్పోరేషన్ మున్సిపల్ ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో వైఎస్సార్‌సీపీ ముస్లిం మైనార్టీ నాయకులు గోరుగోల్డ్, జేకే జనం కోసం యూత్ వెల్ఫేర్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో విద్యాసామాగ్రి అందచేసి దాతృత్వాన్ని చాటుకున్నారు.

దోమతెరల వితరణ

కడప కోటిరెడ్డిసర్కిల్ : కడప నగరంలోని చౌడమ్మ వృద్ధాశ్రమానికి నగరంలోని రెడ్డికాలనీలోగల హెబ్రోన్ చర్చి ప్రతినిధులు ఎలీసా రామయ్య, జాన్ ప్రభాకర్, తిమోతిలు దోమతెరలను అందజేసి అన్నదానం చేశారు.

డీఎస్ఏ స్టేడియంకు మహర్దశ

కడప స్పోర్ట్స్ : కడప నగరంలోని డీఎస్ఏ క్రీడా మైదానంలో అంతర్జాతీయ స్థాయి హాకీ కోర్టు ఏర్పాటు కానుండడం శుభపరిణామమని ఉప ముఖ్యమంత్రి అంజద్‌బాష, నగర మేయర్ సురేష్ బాబులు పేర్కొన్నారు.

గురువారం రాత్రి డీఎస్ఏ క్రీడా మైదానంలో హాకీ క్రీడాకారుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ధ్యాన్‌చంద్ అకాడమి డైరెక్టర్ సుబాన్‌బాష మాట్లాడారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సూర్యనారాయణరావు, వైఎస్సార్ సీపీ నాయకులు తోటకృష్ణ, సుబ్బారెడ్డి, కోచ్‌లు, వైఎస్సార్ సీపీ నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఆర్టీసీని ఆదుకున్న ముఖ్యమంత్రి

కడప కోటిరెడ్డిసర్కిల్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఏపీఎస్ ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చి చరిత్ర సృష్టించారని సోషల్ వెల్ఫేర్ బోర్డు రాష్ట్ర చైర్మన్ పులి సునీల్‌కుమార్, టీటీడీ బోర్డు మెంబర్ యానాదయ్యలు తెలిపారు. గురువారం కడప ఆర్టీసీ బస్టాండులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జన్మదినాన్ని పురస్కరించుకుని వైఎస్సార్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాబా ఫకృద్దీన్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

దాతృత్వం

కడప ఎడ్యుకేషన్ : దీనబంధు స్వచ్ఛంద సంస్థ తమ దాతృత్వాన్ని చాటుకుంది. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం కడప జయనగర్‌కాలనీ జెడ్పీ హైస్కూల్లో దీనబంధు స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు జనార్థన్‌రెడ్డి రూ.50 వేల చెక్కును డిప్యూటీ సీఎం అంజాద్‌బాష చేతుల మీదుగా డీఈఓ రాఘవరెడ్డికి అందచేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. జనార్థన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు జిల్లాస్థాయిలో ప్రతిభ చూపినవారికి వరుసగా మొదటి ఐదు స్థానాలకు రూ.15 వేలు, రూ.12,500, రూ.10 వేలు, రూ.7500, రూ.5000 ఇవ్వాలని జిల్లా అధికారి రాఘవరెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో కడప ఎంఈఓ పాలెం నారాయణ, హెచ్‌ఎం భాగ్యవతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కడప ఎడ్యుకేషన్ : డిప్యూటీ సీఎం చేతులమీదుగా డీఈఓకు చెక్కు అందజేస్తున్న జనార్థన్‌రెడ్డి



కడప కోటిరెడ్డిసర్కిల్ : కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



కడప స్పోర్ట్స్ : కేక్ కట్ చేస్తున్న ఉప ముఖ్యమంత్రి అంజద్‌బాష



కడప కోటిరెడ్డిసర్కిల్ : దోమతెరలు అందజేస్తున్న దృశ్యం



వైవీయూ : కేక్ కట్ చేస్తున్న వీసీ ఆచార్య చింతా సుధాకర్, ప్రిన్సిపాల్ తదితరులు



ఏఎఫ్‌యూ: రక్తదానం చేస్తున్న సిబ్బందిని అభినందిస్తున్న వీసీ, రిజిస్ట్రార్

క్లుప్తంగా

ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా

కడప సెవెన్‌రోడ్స్ : పెండ్లిమర్రి మండలంలో గుట్ట, కొండపోరంబోకు భూములను కబ్జాదారుల నుంచి కాపాడాలని కోరుతూ సీపీఐ నాయకులు గురువారం ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ కబ్జాదారుల కొమ్ముకాస్తున్న తహసీల్దార్ ఉదయభాస్కర్‌రాజును సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు సావంత్ సుధాకర్‌రావు, కేసీ బాదుల్లా, మునెయ్య, లింగన్న, నాగిరెడ్డి, పక్కీరప్ప తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

కడప కార్పొరేషన్ : కడప నగరం జిల్లా పరిషత్ ఆవరణంలో ఉన్న ప్రేమాలయ నిరాశ్రయుల వసతి గృహంలో తిరుమల టింబర్ డిపో వ్యవస్థాపకులు కంచి వెంకట సుబ్బయ్య 7వ వర్ధంతి సందర్భంగా శ్రీ సాయి యువజన సేవా సంఘం అధ్యక్షుడు ఎం. చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారి కుమారులు కె.గోపీక్రిష్ణ, కె.సురేంద్రనాథ్, సంఘం నాయకులు సాయిపేట శ్రీను, శంకరాపురం సింధు, సుబ్బరాయుడు, రవి, మాధవరెడ్డి, ఆశ్రమ నిర్వాహకులు శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

డిగ్రీ పరీక్షా కేంద్రాల తనిఖీ

వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయం పరిధిలో నిర్వహిస్తున్న డిగ్రీ పరీక్షలను వైస్ చాన్సలర్ ఆచార్య చింతా సుధాకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం కమలాపురంలోని సీఎస్ఎస్ఆర్ అండ్ ఎస్ఆర్ఆర్ఎం డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న పరీక్షల తీరును ఆయన పరిశీలించారు. విద్యార్థుల హాల్‌టికెట్లను పరిశీలించి, పరీక్షా కేంద్రం పరిసరాలను గమనించారు. పరీక్షల విధులను బాధ్యతతో నిర్వహించాలని సూచించారు.

వసతి గృహాలకు నిధులు కేటాయించాలి

కడప సెవెన్‌రోడ్స్ : సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు నిధులు కేటాయించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వలరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ అంశంపై కోటిరెడ్డిసర్కిల్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీగా వచ్చి ధర్నా నిర్వహించారు. వలరాజు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమ వసతి గృహాలు ఇప్పటికీ అద్దె భవనాల్లోనే నడుస్తున్నాయన్నారు. మెగా డీఎస్సీ తక్షణమే విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష, కార్యదర్శులు అరుణ్‌కుమార్, శివశంకర్, నాయకులు చంద్ర శివతేజ, పీటర్, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

కడప ఎడ్యుకేషన్ : నగరంలోని జయనగర్ కాలనీ జెడ్పీ బాలికల హైస్కూల్లో పిల్లలకు వడ్డించే భోజనాన్ని గురువారం డిప్యూటీ సీఎం అంజద్‌బాషా పరిశీలించారు. స్వయంగా తిని రుచి చూశారు. గురువారం ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమాన్ని హాజరైన అయన మధ్యాహ్న భోజనం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

అంగన్‌వాడీల నిరసన

కడప కోటిరెడ్డిసర్కిల్ : తమ సమస్యలకు పరిష్కారం చూపాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను ఆమోదించాలని కోరుతూ అంగన్వాడీలు చేపట్టిన సమ్మె గురువారానికి 10వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా వారు కడప నగరంలోని ఐసీడీఎస్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

కడప వైఎస్ఆర్ సర్కిల్ : నగర శివార్లలోని ఊటుకూరు వద్ద గల జిల్లా ఉపరవాణ శాఖ కమిషనర్ కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం జిల్లా ఉపరవాణ శాఖ కమిషనర్ ఈ. మీరా ప్రసాద్ ఆధ్వర్యంలో సిఎస్ఐ సెంట్రల్ చర్చ్ పాస్టర్ మాతయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఎంవీఐ విజయభాస్కర్, ఏఎంవీఐ లక్ష్మీప్రసన్న, ఏఓ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

- ఏసుక్రీస్తును ప్రతి ఒక్కరూ మార్గదర్శకంగా తీసుకోవాలని డీసీసీ అధ్యక్షుడు గుండ్లకుంట శ్రీరాములు పేర్కొన్నారు. గురువారం నగరంలోని ఇందిరా భవన్‌లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించి కేకు కట్ చేశారు.

నూతన నియామకం



మాట్లాడుతున్న జిల్లా అర్చక సమైక్య సంఘం నూతన జిల్లా అధ్యక్షుడు వీరభద్రశర్మ

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో గురువారం కడప జిల్లా అర్చక సమైక్య సంఘం నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. సంఘం గౌరవాధ్యక్షుడుగా శేషఫణి శర్మ, మహేష్ శర్మ, నాగరాజ శర్మ, వెంకటేష్ శర్మ, అధ్యక్షుడిగా జి.వీరభద్రశర్మ, ఉపాధ్యక్షులుగా రాజశేఖర శర్మ, ప్రకాశ్ శర్మ, చిదానంద రావు, కార్యదర్శులుగా నాగేశ్వరరావు, మధుశర్మ, ఉప కార్యదర్శులుగా రవికుమార్, కోశాధికారిగా కుమారస్వామి, ఉప కోశాధికారిగా వెంకటసుబ్బయ్య, సలహాదారులుగా నరేంద్రశర్మ, న్యాయ సలహాదారులు బీవీ రవికుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

విద్యకు అధిక ప్రాధాన్యత

కడప కార్పొరేషన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులందరికీ ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఇవి అందుకున్న విద్యార్థులు పట్టరాని సంతోషంతో థ్యాంక్యూ.. మావయ్యా అని నినదించారు. కడప నగరంలోని స్థానిక మున్సిపల్ ఉర్దూ బాలుర పాఠశాలలో 40 మంది విద్యార్థులకు ట్యాబ్‌లను 25వ డివిజన్ కార్పొరేటర్ కె. సూర్యనారాయణ రావు పంపిణీ చేశారు. అంతకుముందు వారు కేక్ కట్ చేశారు.

- కడప నగరం ఎర్రముక్కపల్లెలోని గాంధీనగర్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో 80 మంది విద్యార్థులకు 20వ డివిజన్ ఇన్‌చార్జి శ్రీరంజన్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు సత్యసుజాత ట్యాబ్‌లు పంపిణీ చేశారు.
- 29వ డివిజన్‌లోని మున్సిపల్ ఉర్దూ బాలికల ఉన్నత పాఠశాలలో కార్పొరేటర్ ఎస్ఎండీ రిజ్వాన్ బాషా, వైఎస్సార్‌సీపీ నాయకులు బీహెచ్ ఇలియాస్, డా. సొహైల్ అహ్మద్ తదితరులు విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డివిజన్ ఇన్‌చార్జి డిష్ జిలాన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మున్సిపల్ ఉర్దూ బాలుర పాఠశాలలో ట్యాబ్‌లు పంపిణీ చేసిన దృశ్యం

ఉచిత శిక్షణ

కడప కోటిరెడ్డిసర్కిల్ : కడప నగరంలోని అల్మాస్‌పేటలోగల పీఎంకేకే కేంద్ర ప్రభుత్వ నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ శిక్షణా కేంద్రంలో సింక్రోసర్వ్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నామని సెంటర్ మేనేజర్ ఎస్‌కే అంజుమ్ తెలిపారు. టెన్త్, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ చేసిన యువతీ యువకులకు జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్, డ్రోన్ సర్వీసు టెక్నిషియన్‌తోపాటు టైలరింగ్ కోర్సుల్లో జనవరి మొదటి వారంలో ఉచిత శిక్షణ ఇస్తామన్నారు. వివరాలకు 92810 42749, 63018 51535 నెంబరులో సంప్రదించాలన్నారు.

పర్యటనా ప్రాంతాల పరిశీలన

సింహాద్రిపురం : మండల కేంద్రమైన సింహాద్రిపురంలో జరిగిన అభివృద్ధి పనులతో పాటు ప్రభుత్వ కార్యాలయ భవనాల ప్రారంభానికి ఈనెల 24వ తేదీన వస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనా ఏర్పాట్లను జెడ్పీ సీఈఓ సుధాకర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సీఎం పర్యటనా ఏర్పాట్ల గురించి డిప్యూటీ సీఈఓ రమణారెడ్డితో సమీక్షించారు. కార్యక్రమంలో డీఎల్‌డీఓ సురేంద్ర, ఎంపీడీఓ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

వీరపునాయునిపల్లె : గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మండల వైద్యాధికారి మహమ్మద్ తాహా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ ఆరోగ్య శ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, మండల అభివృద్ధి అధికారి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు రాఘవ యాదవ్ మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు వరం ఆరోగ్యశ్రీ

ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్‌బాష

కడప కార్పొరేషన్ : వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ నిరుపేదలకు వరం లాంటిదని ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా అన్నారు. గురువారం స్థానిక 21 వ డివిజన్ పరిధిలో ఎర్రముక్కపల్లి సాయిబాబా గుడి వద్ద కార్పొరేటర్ మోతుకూరు సుజాత, డివిజన్ ఇంచార్జీ మోతుకూరు సుబ్బారాయుడు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కార్డులను డిప్యూటీ సీఎం పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా అంజాద్ బాష మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రభుత్వంలోనే దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో ఆరోగ్యశ్రీలో ఉచిత వైద్యం అందించే విలువను రూ.5 లక్షల నుండి రూ.25 లక్షలు పెంచడం జరిగిందని అన్నారు. అనంతరం సీఎం వైఎస్ జగన్ జన్మదినాన్ని పురస్కరించుకుని డిప్యూటీ సీఎం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్, డిప్యూటి మేయర్ నిత్యానందరెడ్డి, కార్పొరేటర్ షఫీ, బంగారు నాగయ్య, ఎస్ సుబ్బారెడ్డి, పి.రామ్మోహన్ రెడ్డి, ఎంవీఆర్ ప్రసాద్‌రెడ్డి, తోట కృష్ణ, లక్ష్మయ్య పాల్గొన్నారు.



ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేస్తున్న డిప్యూటీ సీఎం అంజద్‌బాషా తదితరులు

'మా' కలెక్షన్స్ ఆదరించండి



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి



ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి

కడప కోటిరెడ్డిసర్కిల్ : మా కలెక్షన్ షోరూంను మహిళలు సందర్శించి షోరూం నిర్వాహకులు జీవీ కృష్ణారెడ్డి, స్వప్నలను ప్రోత్సహించాలని కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డిలు పిలుపునిచ్చారు. కడప నగరం ప్రకాశ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన 'మా కలెక్షన్స్' షోరూంను వారు ప్రారంభించి మాట్లాడారు. నగరంలో అత్యాధునిక వస్తు సామాగ్రితో షోరూంను ప్రారంభించారన్నారు. ముఖ్యంగా ప్యూర్ సిల్వర్ జ్యువెలరీ ఈ షోరూం ప్రత్యేకతగా చెప్పవచ్చన్నారు.

జగనన్న ను మరోసారి ఆశీర్వదించాలి

కమలాపురం: సంక్షేమ పాలన అందించిన మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక ఎయిమ్ ఫర్ సేవ ఛాత్రాలయంలో జడ్పీటీసీ సుమిత్రా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను ఎమ్మెల్యే ఛాత్రాలయ విద్యార్థులతో కలసి కట్ చేశారు. విద్యార్థులతో పాటు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలకు కేక్ తినిపించారు. అలాగే విద్యార్థులకు అల్పాహారం వడ్డించారు. అనంతరం పార్టీ కార్యాలయం వద్ద హార్టికల్చర్ స్టేట్ అడ్వైజర్ సంబటూరు ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి అభిమానులకు తినిపించారు. అలాగే నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రసాద్‌రెడ్డి ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, సీఎస్ నారాయణరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ఎస్సీ పుల్లారెడ్డి, చెన్నకేశవ రెడ్డి పాల్గొన్నారు.

ఉత్సాహంగా యువజనోత్సవాలు

వైవీయూ : వైవీయూలో 'యువభేరి' పేరుతో నిర్వహించిన యువజనోత్సవాల్లో భాగంగా రెండోరోజు గురువారం పలు విభాగాల్లో పోటీలు నిర్వహించారు. వైవీయూ కల్చరల్ కమిటీ కోఆర్డినేటర్ ఆచార్య తప్పెట రామప్రసాద్‌రెడ్డి, స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ ఆచార్య పుత్తా పద్మ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించి దక్షిణ భారతదేశ అంతర్ విశ్వవిద్యాలయాల పోటీల్లో పాల్గొనే వైవీయూ జట్లను ప్రకటించారు. అనంతరం వైవీయూ జట్టుకు ఎంపికైన విద్యార్థుల జాబితాను ప్రకటించారు.

విజేతల వివరాలు..

శాస్త్రీయ నృత్యం : శ్రీదేదీప్య, ఎ. శివశంకర్, తేజస్విని, సి. యామిని.

జానపద నృత్యం : ఎల్.శ్రీజ, ఖలీద్, జి. సతీష్‌కుమార్, ప్రతాప్

నాటకం : పి. మహేశ్వరయ్య, వినయ్, వేణుగోపాల్, రాముడు, నరేష్.



నృత్య ప్రదర్శనలో విద్యార్థినులు

మనోహర్‌బాబుకు ప్రతిభా పురస్కారం

కడప కల్చరల్ : క్రైస్తవుల్లో విశేష సేవలు అందించడంలో ప్రతిభ చూపిన వారికి క్రిస్మస్ ముందస్తు వేడుకల్లో భాగంగా బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిభా పురస్కారాలను అందజేశారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో పలువురు క్రైస్తవ ప్రముఖులకు సేవా పురస్కారాలను అందజేశారు. మన జిల్లా నుంచి కడప నగరానికి చెందిన సీఎస్ఐ సెంట్రల్ చర్చి కమిటీ కార్యదర్శి పి.మనోహర్‌బాబుకు ఈ అవార్డు లభించింది. బుధవారం రాత్రి విజయవాడలో ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ గౌరవం లభించినందుకు జిల్లాలోని సీఎస్ఐ సంఘాల ప్రముఖులు, చర్చిల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేసి మనోహర్‌బాబును అభినందించారు.



మనోహర్‌బాబుకు పురస్కారం అందజేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి (ఫైల్)

చెకుముకి పరీక్షలు ప్రారంభం

కడప కల్చరల్ : చెకుముకి సైన్స్ సంబరాలలో భాగంగా మండల స్థాయి పరీక్షలు గురువారం కడప నగరంలో సీఎస్ఐ పాఠశాలలో ప్రారంభమయ్యాయి. ఒక్కొక్క బృందంలో ముగ్గురు చొప్పున మొత్తం నగరంలో 43 బృందాలు, ప్రైవేటు పాఠశాలల నుండి 13 బృందాలు ప్రభుత్వ పాఠశాలల నుండి 160 మంది విద్యార్థులు పాఠశాల స్థాయి పోటీ పరీక్షలలో పాల్గొన్నారు. వీరిలో ప్రతిభ చూపిన వారిని విజేతలుగా ప్రకటించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక ఇలాంటి కార్యక్రమాల్ని విద్యార్థులకు అందించడం ద్వారా వారిలోని భయాన్ని పోగొడుతుందని, పోటీ పరీక్షల్లో పాల్గొనాలని ఉత్సాహాన్ని కల్పిస్తుందన్నారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కోశాధికారి రాజశేఖర్ రాహుల్, జిల్లా కార్యదర్శి బాలబయన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పరీక్షల బాధ్యులు వెంకటేశ్వర్లు, సమతా విభాగం నాయకులు సునీత, జన విజ్ఞాన వేదిక నగర అధ్యక్షులు శివరాం, గోవిందు, ఆర్ఎస్‌వైఎఫ్ నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అంబవరం ప్రభాకర్‌రెడ్డి

కష్టపడ్డారు.. సాధించారు

కడప అర్బన్ : రాష్ట్రవ్యాప్తంగా సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (ఎస్.ఐ) ఉద్యోగాలకు సంబంధించిన ఫలితాల జాబితాను, కటాఫ్ మార్కుల వివరాలను తెలియజేస్తూ వివరాలను పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు వారు గురువారం రాత్రి ఆన్‌లైన్‌లో వుంచారు. ఈక్రమంలో జిల్లాలోని పోలీస్‌శాఖలో కానిస్టేబుళ్లుగా పనిచేస్తున్న వారిలో కొందరు ఎస్ఐలుగా ఎంపికయ్యారు.


అహర్నిశలు కృషి చేశా..



చిన్నప్పటినుంచి ఎంతో కష్టపడి తల్లిదండ్రులు, బంధువుల సహకారంతో బాగా చదువుకున్నాను. కానిస్టేబుల్‌గా ఎంపికై ఉద్యోగం చేస్తుండగానే ఎస్ఐగా పోస్టులు ప్రభుత్వం విడుదల చేసింది. ఈక్రమంలోనే అహర్నిశలు కృషి చేసి ఎస్ఐగా ఉద్యోగం సాధించాను. నేను చదువుకునేందుకు నా పై అధికారులు సహకరించారు.

- వై. శ్రీనివాసులు, పిసి 3320, బద్వేల్

ఎస్ఐగా ఉద్యోగం సాధించడం గర్వంగా ఉంది..



నేను స్పెషల్ పార్టీ కానిస్టేబుల్‌గా విధులను నిర్వహిస్తూనే ఎస్ఐ ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో విశేషంగా కృషి చేశాను. ఎస్ఐ పరీక్షా ఫలితాల్లో నేను ఉత్తీర్ణత సాధించి ఎంపిక కావడం గర్వకారణంగా ఉంది.

- సూరే నాగరాజు, పి.సి.3416, కడప స్పెషల్‌పార్టీ విభాగం